కథ :

# 'బంధం

ఎన్నారెస్

కొండకీకెలుబెట్టినా ఒగలమాట ఒగలకు ఇనబడెటట్టులేదు– అసలే కపడా కాతంటె, మొత్తంకాతల లూములన్ని పాతమిషిన్లే– కట్టరకట్టర గల్లరగల్లర బల్లర బల్లర ఒకటేలొల్లి– సాలుకు 18 లూములుచొప్పున 13 సాల్లున్నయి– సాలుసాలుకు మిషిని మిషినికి నడుమ మనిషిబట్టె సందున్నది.

లూములఅడుగున నిలువెత్తులోతు అన్నజాలున్నయి– మోకాలుబంటి నీల్లున్నయి.. నిలబడ్డకాడ గొట్టాలల్లనుంచి సల్లగ గాలత్తాంది– గీ గాలిగొట్టాలు పాపం! పనోల్ల కోసమే పెట్టిండ్లని అందరు అనుకుంటరు– గని అవి మిషిన్లమీదిబట్ట సాపుగరావాల్నని, పోగులు బూరుబూరురేగకుంట వుండాల్నని పెట్టినయి– గట్లపెట్టకుంటె మిషిని యేడెక్కి పోగులు పుట్టపుట్టతెగి, తెగినపోగు ఏకినదూదోలె యిచ్చుకపొయ్యి, అంత బూరురేగుతది– చేతికిరాదు. గందుకనె గీ గాలిగొట్టాలుబెడ్తరు– దీన్ని వెదర్ కండీషనా యేమొ అంటరు– సన్నటిది దొడ్డుది గిట్లనడిచే పోగునుబట్టి యీ గాలి, సల్లదనం యెక్కువ తక్కువజేస్తరు.

---

పనిరా? ఇక్కడ అందరు మాతీర్మానానికి ఒప్పుకుంటమని కూసుంటిరి. మల్లగిదేంది! ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతానుర్రి. గిసుమంటి దానికి పెద్దమనుషులెందుకు? మా గౌరవం కాపాడకపొయినంక ఇంకమేం జెప్పే తీర్పేమున్నది?" అని వెంకటేశ్వర్రావు లేసి తిరిగి

"లేవవయ్యా పోదాం. ఏంజేసుకుంటరో జేసుకోనియ్యి ఇగ" అని లేచాడు. వెంకటేశ్వర్రావు గూడా లేచిపోబొయ్యాడు.

నర్సరాజు తన చేతిలోని కాగితాలు షావుకారుకు అందివ్వబోతుండగా వెంకన్న పరుగునవచ్చి ఆ కాగితాలు అందుకుని అడ్డం నిలువు పరపరాచింపేశాడు. షావుకారు గుండె అగినంతపనయింది. పటేలు పట్వారీలు, సాతాని రంగయ్యా శిలావిగ్రహాల్లా నిలబడిపోయారు. వెంకన్న జనంకేసితిరిగి "గిదే పంచాయితి తీర్మానం" అని "లేర్రి - నడువుర్రి" అని ఆముక్కలుగాల్లోకి ఎగరేశాడు. జనంవెళ్ళిపోతుంటే కాళ్ల కింది మట్టి గోధూళిలా అలుముకుంది. ఆధూళితెరల్లోంచి కాగితం ముక్కలు కింద

ఒక్కొక్కలు రెండొర్రెండు లూములమీద పనిజేస్తాండ్రు- లూములసుట్టు బల్లి పాతరతీర్గ అన్ని బోగులే- అంతగజిబిజి గజిబిజిగున్నది.

"బట్ట మంచిగత్త లేదంటరు, తోకమట్టంటరు, తొల్దండేరంటరు- నీయక్క మిషిన్లు మార్చియ్యండ్రి అంటెయినరు- యిగొ గిదెగోప- నీయక్క- ఓపిషిన్ని యిర్గనేగొడ్త యిగ" నొసలుగొట్టుకుంట యీరన్న గట్టిగనె అంటాండు- గని సూపె టోల్లకు అయినె నోల్లెనోల్లెనె యేందో అనుకుంటాండు అనిపిస్తది. జోట కూసున్న దట- నడుమ జోరెలుష సరిబోగులు గోయింద- "యింతేమున్నది, పూటగుంజుడ్డి- బోగులెక్కించి బొతంజేసెటోల్లకు పాపయ్యపాపం కొలికిలకర్తది" అనుకుంట లూము యెనుక బీముమొకానబొయిండు- అడ మోటరున్నది- పంచె దగ్గెరగట్టుకొని బీము కొద్దిగ సల్లిడిసిండు- అంతకుముందె అచ్చులుకొంచెం యెక్కువజరిపిండు- పట్టరు సందు అచ్చులసందులకువంగి బోగులుయేర్తాండు- నడుము టింగుమంటాంది- గింతల మిల్లుసీటిచ్చింది- అందరు చాయలుదాగబోతాండ్రు- యీరన్నగూడ యిడిసిన అంగి జేబులకెల్లి ఓ పావులపైసలున్న ఓపీడి తీసుకొని నడుముబట్టుకొని సద్దిరిసి కాల్లు తిమ్మిరిబట్టి ఒక్కొక్కఅడుగేసుకుంట క్యాంటీనుమొకాన బొయిండు. అందరు యెవ లకు వాల్లె పైసలు అడయిచ్చి చాయలుదెచ్చుకొని టేబులుకాడకూసోని తాగుతాండ్లు యీరన్న తెచ్చుకున్న చాయతాక్కుంట యెమురుంగ తోటి జోడాయినెతోటి "యెట్లనె గిట్లయితె, వాడేమొ పొగుబొయింది, కర్నిలత్తానయి, కుమాషులుబడ్డయి అదయింది ఇదయిందని రిమార్కురాత్తడు- మిషిన్లేమొ గిట్లపతాయిస్తానయి- యిగగిట్లైపుంటద మరి మనకత" మిషిన్ల జోటగూసున్నదని, పూటపనిబాయెనని ఒదుక్కుంట చెప్పుకున్నడు.

"యేందో యేమొ, దర్మంజెప్పి దర్మరాజాంటె దుడ్డెబర్రెనాదేనన్రి యూనియ నోల్లు- వాల్లువాల్లు ఒక్కటయి మనల్ని గిట్ల పంపుక తింటాండ్లు- మనం సత్తెవానికేంది బతుకుతె వానికేంది- అప్పులోడు వసూలుజేసినట్టుగ జీతాల్నాడు పుల్లు గేటుకాడ కూసోని చందాలు వసూల్జేసుకుంటె అయిపాయె వానిపనిదీరె- యిగ మన తిప్పలు వాల్లకెందుకు" బీడి అంటుబెట్టుకుంట ఒగలకొగలు అనుకుంటాండ్లు.

"గంతేనానె, మొన్న యూనియనోల్లు స్ట్రయికుజేత్తం అని మీటింగులుబెట్టిరె ! గదేందొ యెరికేన ? మన పెసిడెంటు కొడుకు అమిరికల సదువబోతాండట- మరి

పూకెవేలయిద్ద? ముప్పయివేలరూపాలు- మసల్ని అడ్డంబెట్టుకొని బెదిరిచ్చుక దొబ్బిండట గది, గట్లున్నది కొడుకు తమాషె" యింకొగాయినె సదుమవచ్చి యిప్పి చెప్పిండు.

గిర్ని కూతబెట్టింది.

"హాయ్యో హాయ్యో! చొచొచొచొ! వాడు అపాత పెసిడెంటు గుడ్డెలుగను కుంటె- గుడ్డెలుగు చేతులకెల్లి తోడేలునోట్లె బడ్డట్టాయెర మనబతుకు- ఛి, ఛి, ఛీ" నెత్తిగొట్టుకుంట లేచిండ్లు- కాతలకు వోయిండ్లు.

లూములకు మొనలకు వాల్లెవొయ్యి ఒడిసిన ఊశెలు తీసుకవొయి నిండుకండెలు తెచ్చుకోవాలె- గింద్ల గంటటయిము పీక్కవొద్ది- గట్లనె ఒగాయినె కండెలుమోసుకొని లూముల సందులకచ్చి, రొండుమూడు కండెలు దీపెటోల్లకు పక్క లూములకెల్లి ఒడిసెల గుండోలె జోట రయ్యినవచ్చి ఆయినె కంతకు దలిగింది. "అవ్వ, సత్తినే!" అన్నడు గంతె- ఆ సందుల బడివొయిండు. గిది జూసినపక్కాయినె ఆ కాతలున్న ఒగ ఇనుప కంబాను 5 నెం. పానరుతోని ఠన్ ఠన్ ఠన్మని కొట్టిండు. గదొక్కటె కాతల అందరికి ఇనబడ్తది. అందరు లూములు బందుజేసి వురికచ్చిండ్లు. దెబ్బదలిగి నాయినెను అమాంతం లేబట్టుకచ్చి ఇవుతల పండబెట్టి, ఒగలు చెపులు మూసిండ్లు- ఒగలు మొకంమీన నీల్లుజల్లిండ్లు- ఒగాయినె పెయిమీది పంచెకొంగుతోని గాలిసురు తాండు- కాల్లుజేతులు సూత్తాండ్లు, సల్తాండ్లు. యేందో యేందో యెటుతోచనోల్లు సుట్టు ముసురుకున్నోల్ల సందులకెల్లి ఇట్నుంచి ఓపారి అట్నుంచి ఓపారి సూత్తాండ్లు- సుట్టు తిరుగుతాండ్లు. దెబ్బదలిగినాయినె కొద్దిగ మెసిలిండు. గింతల ఒగాయినె మంచి నీల్లున్న చా దెచ్చిండు. "జర్గుండ్లి జర్గుండ్లి" అనుకుంటవచ్చి తలాపున కూసున్నా యినెకు చాయందిచ్చిండు. "అరేయ్ మీరు కొద్దిగ దూరంజరుగుర్రి- గింత గాలత్త లేదు- ఇగో వీరన్న, గింత తుక్కుబట్టరాదోయి పీనితలాపున బెడ్దాం" అని చెప్పి, తీసుకచ్చిన తుక్కును తలకాయెకిందబెట్టి గప్పటిదాక వుంచిన ఆయినె తొడనుదీసిండు. ముందుగాల గిన్నవిన్ని గిన్నవిన్ని నీల్లుతాగిచ్చి అటెనక చెంచెతోని ఒక్కొక్కసుక్క చా నోట్లె యిడుస్తాంటె, సుట్టు ఆరాటంతోని సూసెటోల్లు గుటక్కలేత్తాండ్లు. విక్కి విక్కి సూత్తాండ్లు- అందరి మొకాలు యిచారంగున్నయి- "అవ్వా, అయ్యో, ఓ నాయిన, ఓ అవ్వ, అవ్వా...." తనుసుకుంట మూలుక్కుంట మెల్లెమెల్లెగ కండ్లు దెరిసిండు- ఆయినెకంతలనారాలు పొంగి నొప్పితోని బాదపడ్తాండు- గని సుట్టు

గుంపులకెల్లి ఇవుతలికచ్చి "ఇగ బారస్రి, వానికిగ రొంతగొట్టిన సొప్పలేదు, పాస్రి" అనుకుంట వాల్ల వెన్కబోయిన ముడ్డిపంచెను సాపుగయిప్పుకుంట చెవులున్న బీడిముక్క దీసి మొపల్నె అగ్గిపుల్ల అడిగి అంటుబెట్టుకున్నడు.

గప్పుడు కపడాకాత సూపరువైజరు ఆపీసులకెల్లి బొత్తమీది పాయింటుజారి పోంగ మీదికి యొగేసుకుంట మెల్లెగవచ్చిండు- "క్యా హువారె సట్ లోగ్ ఇదర్ జమాహువాహై- క్యా, క్యాహువా, చోక్ రేకొ మార్ లగ్గయా? అరే క్యోం నైలగ్ తా కామ్ పర్ పీకెఆతా, కుచ్ గాండ్ కబర్ హై మాకెలొడెకో" అనుకుంట మల్ల ఆపీసులకు పొయిండు- ఆపీసుల యిస్కపీస యింక పురాగ అయిపోలె.

"నీయవ్వ! మిషిన్లిరగ్గొట్టి కుప్పబెడ్తె గప్పుడు దెల్తదిర, పీకెతయి గీకెతయి వాడుయింట్ల ఇయ్యాల గంజన్న తాగిండొలేదొగాని, తాగచ్చిండంటండు- తాగుడు" బీడీఅంటుబెట్టుకునోల్లు తుపుక్కనూంచి అన్నడు. గిది వీల్లుమాట్లాడెబాస ఆ సూపరువైజరుకు తెలువదిగని, వాల్ల బంట్లుపుంటరుగద, యొక్కచ్చిచెప్పిండ్లు "సార్ వాల్లు మిషిన్లు యిరగ్గొత్తరట" అని- "అచ్చా!" అనుకుంటపొయిండు.

మొత్తం కాతలోల్లు మీటింగు పెట్టుకున్నరు- మోటరుపట్టాలమీద, లూములకు సైకులకు జాలీలు గొట్టియ్యాల్ననీ, లూములకాడికి కండెలుదెచ్చియ్యటానికి మనిషిని బెట్టాల్ననీ, లూములు కరాబుండి జోటగిసకూసుంటె లూముబాగయ్యేదాక అయిన పైమకు కట్టియ్యాల్ననీ, అసలు మొత్తం పాతమిషిన్లన్ని మార్పియ్యాల్నని- ముక్యంగ జీతాలు, కూల్లు రూపాయికి రూపాయిపెర్గాల్నని డిమాండులు తీర్మానం జేసుకున్నరు- దెబ్బతాకినోని గురించిగూడ అనుకున్నరు.

డిమాండ్లు మిల్లు మేనేజుమెంటుకు, లేబరు కమీషనరుకు పంపిండ్లు. ఇంతకు ముందు కార్మికులకు తెలువకుంటనే మూడేండ్లు యే డిమాండ్లుజెయ్యమని యూనియనోల్లు ఎగిరిమెంటు అయిండ్లట- గందుకనె ఇన్నిరోజులు ఏంజేసేటట్టు లేకుండె- ఎగిరిమెంటు అయిపోంగనె డిమాండ్లుబెట్టినుస్రి- ఈసారి యూనియనోల్ల ఎత్తులు సాగనియ్యలేదు కార్మికులు- అయితె ఎన్నిదినాలుగడిసినా పడీసప్పుడులేదు. ఇగ గిట్లయితె కలువదని మొత్తంకార్మికులు వాల్ల ఆలిపిల్లలతోని మిల్లుగేటుముంగట మేనేజరును గెరావుజేసిండ్లు- రొండుమూడుగంటలు ఎండల ఎటు కదలనియ్యలేదు- యింతల పోలీసులచ్చిండ్లు- ముఖ్యమైనోల్ల ఇద్దర్ని బిలిసిండ్లు- వాల్లు సంగతంత చెప్పిండ్లు- "అచ్చ అచ్చ, లేబరు ఆపీసరుతోని మీటింగు యేర్పాటుజేపిస్త- యిగ మీరు యిండ్లల్లకుబోండ్లి" అని పోలీసాపీసరు నడిమిల మాట్లాడి పంపిచ్చిండు.

మూడోవాడు: లేబరాపీసుల మీటింగు:

పర్దలేబట్టి లబ్బరి తలుపు నూకేసుకుంట లోపలికిబోతె పెద్ద టేబిలు- ఎదురుంగ లేబరుఆపీసరు- ఆయినె పక్కపొంటి మెత్తటి కుర్చీల మిల్లు డైరెక్టరుసాబు- ఆయినెకు ఈ బాసల్ది ఆ బాసల, ఆ బాసల్ది ఈ బాసల చెప్పెటానికె ఒగాయినె- ఆ పక్కనె ఇంకొగలు వాల్లతరుపోల్లు. యిగ ఆపీసరుకు ఎదురుంగ అయిదు కుర్చీలల్ల కార్మికులు. యూనియను పెసిడెంటుకు హైదరాబాదల పనున్నదని రాలేదట- వచ్చిన పెకెట్రిటరి నామ్కెవాస్తె కూసున్నడు- అసలు ఈ మీటింగుబెట్టుడు వాల్లకు యిస్టంలేదు. లోపల గోడపొంట గూడ కొందరు కార్మికులు అడిగి నిలుసున్నరు.

ప్యాక్టరీ యిసపెక్టరు గూడ ఆడకూసున్నడు. గాయినె యాడాదికి ఆర్నెల్లకు ఎన్నడు మిల్లుకు చెకింగుకు రానేరాడు- ఎన్నడన్న వచ్చిండంటె సక్కగ మిల్లు ఆపీసులకె- ఆపీసుల అయినె మాట్లాడుకునేదేందొ మాట్లాడుకున్నడంటె యిగ మల్ల సక్కగ యెల్లుడె- కాతలమొకాన కన్నెత్తి చూసిందిలేదు, చెకింగు చేసిందిలేదు.

మీటింగు చాలయింది.

ఆపీసరు వీల్లముచ్చట వాల్లముచ్చట తెల్లకాయిదాలమీద ఒకటే రాసుడు రాత్తాండు.

మోటరు పట్టాలకిందు, లూముల పైడులకు జల్లీలు బెట్టిస్తమన్నరు-

లూముల కాడికి కుండెలు తెప్పిస్తమన్నరు- దానికి నూకుడుబండి యేర్పాటు చెయ్యాల్నంటె గూడ 'సరె' అన్నరు-

దెబ్బ తలిగినోనికి ఇంతో అంతో ఇప్పిస్తమన్నరు-

కోట గూసున్నప్పుడు అయిన టైముకు కట్టిచ్చుడు గురించి ఆలోచించుకోటానికి టైమడిగిండ్లు.

ఒక్కొక్కటి యింటాంటె కార్మికుల మొకాలు సంబురంతోని కలకల్లాడ్తానయ్. మనమూటె గెలిసిందని మన్సుల పొంగిపోతాండ్లు- నాలొగ్రిజులాగినా పలితం దక్కిందని లేదంటఆపీసరు గూడ మన గురించి చాన చెప్పిపుంటడని ఆయినె చాన మంచోడని అనుకుంటాన్రు.

తర్వాత "పాత లూములు, మిషిన్లు మార్చుడంటె మాటలుగాదు. మెల్లెమెల్లెగ మారుస్తాం" అన్నరు-

"నిజమే గద, మార్చుడంటె మాటలా- సరెతియ్" అనుకున్నరు కార్మికులు.

యిగ జీతాలు, కూలు-

"అడిగెటానికి బుద్ధుండాలె- మీకోసం, కార్మికులకోసం గవుర్నమెంటు చట్టం చేసింది- దేశంల దరలు బెరిగితె, పెరిగిన దరల పకారంగ డి.ఎ బెంచుమని పత్రాక మిల్లోని తంయ్య వలగ్గొట్టి యిప్పిస్తాంది గవుర్నమెంటు. మేం గాదంటానము ? దాని పకారంగా ఇస్తనేవుంటిమి- దీంట్ల మీరు యింక యేం మాట్లాడినా చట్టాన్ని కాదనోల్లు అయితరు- బాగ ఆలోచించుకోండ్లి- మీ మంచికె చెప్తున్నం" అన్నరు.

ఇదేందిరో యేమొ సట్టమని చిక్కులబెడ్తాండో అనుకున్నరు-

"సట్టవేందిర పట్టం, రూపాయిబెట్టి యెటు దిప్పితె అటు మలుగుతది సట్టం" గోడపొంట నిలబడ్డోల్ల యెవడో అన్నడు.

"ఏయ్, ఎవలది- బయటికి నడ్వండి- గంత చెల్లినోల్లు గిడికెందు కచ్చిండ్లు" ఆపీసరు.

"గల్లదుగుండ్లి బాంచెను- పనిలేకచ్చిండ్లు" ఆమాట యెవలనన్నడో ఆపీసరుకు అంతుపట్టలె- కొంచెం కండ్లులేబట్టి చూసిండు- ఆమాట అన్నాయినె జేబుసదురుకుంట బీడిముక్క యెమకులాడుకుంట లేశిపోతాండు.

"అదిగాదుసార్, గీ సట్టాలు పట్టాలు మాకోసం జేసినయికావు- యివి పేట్ల కోసం జేసినయి- గిదే సట్టం జెయ్యకముందు ఇంట్ల ఒక్కడు వస్నేత్తె కుటుంబమంత తినేది- ఇప్పుడు ఇంట్ల అందరు జేసినా తిండికెల్తలేదు- యిగ మరి దరల పకారంగ కుంటెక్కడ బెరిగిందో మాకైతె దెల్తలేదు" కార్మికుడు.

"గచెట్లనయ్య- అక్కడ పైసపైస లెక్కగట్టి పెరిగినరేట్ల పక్రికారంగ మీకు డి. ఏ పెంచుతాండ్రుగద, దాన్ని మనం కాదనగలమా ?" లేబరాపీసరు.

"అయ్యా నాదొక్కముచ్చట- కొంచెం మంచిగ మన్సులబెట్టాలె"

"పర్వాలేదు- చెప్పవయ్య" ఆపీసరు.

"గీ డిఏలు గిఏలు చెయ్యకముందు మాజీతం 150 రూ. ఉండె- అప్పుడు ఆ జీతంలోని మొత్తం బియ్యమే తీసుకుంటె, అప్పటిదర 32 లేక 33 రూ. బస్త చొ॥ యెంతలేదన్న నాల్గున్నర బస్తాలచ్చేటియి. యిప్పుడు మాజీతం 460/- రూ. అంటె మూడువంతులు బెరిగింది. కని యిప్పటి మాజీతంగిన్క మొత్తం బియ్యమేకొంటె బస్తన్నరకంటె యెక్కువరావు. మూడుబస్తాలబియ్యం మాయం. యిగ పెరిగిన దరల పక్రికారంగ యేదబెరిగిందో మీరేచెప్పాలె" కార్మికుడు.

"ఇగోమిష్టర్, నీపేరేందో. (చెప్పిండు) అవ్వ, ఎల్లయ్య ! గవర్నమెంటు నూపెట్టే దరలపట్టిక సరిగలేదంటవా ?"

"కరక్టేసార్"

"మరి డిఏ లెక్క తప్పంటవా?"

"లేద్సార్- గని గండ్లోతిర్గాసున్నది."

"యేంటిది?"

"గి డిఏ సట్టంజేసినప్పుడు మా జీతంమొత్తంమీద డిఏ పెంచేటోల్లు. సగం సగంజేసి, సగంమీద డిఏ అన్నరు, సగంబేసిన్రు. ఈ బేసికన్నది పోలియో రోగమచ్చిన కాలోలె కుర్సయింది. డిఏమో లెక్కప్రకారం బెరిగింది. అట్లబేసికని ఇదని లేకుంట కలిపిచ్చిన్న జీతాన్ని అప్పట్నుంచి లెక్కగట్టండిసార్, మీకేదెత్తది" ఎల్లయ్య.

"యే సబ్ బక్వాస్ సున్నేకేలియె హమారె వక్త్ నహీ హై- బొంబైమె డైరెక్టర్స్ మీటింగ్ హై- హమ్ జారైం-" మేనేజిమెంటు లేచిపోయింది.

లేబరాపీసరు "లేకుంటేందయ, యేమొ అన్నిమొండిసవాల్లు జేత్తరు. వాల్లు పెదపెద్దోల్లు పనులుండయ? యిగ నీకోపం కూసుంటరా వాల్లిడ- మీకు మాట్లాడె తరీకదెల్వదయ- మిషినిరగ్గొడతమన్నరట గద- యేదో అయ్యా అవ్వ అనాలె, పైసో రెండుపైసలో రాబట్టుకోవాలె" అన్నడు.

"అంటె జనోల్లంత మిషినిరగ్గొడ్తరా సార్- యింట్ల పొలగాండ్లు పూకె పరాయిస్తాంటె "పీనియవ్వ, పోరన్ని రెండుగాల్లుబట్టి బండగొట్రి" అంటరు- గని గంతల్నె ఆ పోరడె పోట్టాయిదాకిపడ్తె వాల్లపానాలు తండ్లాడ్తయ్- జెప్పనలేవట్టి ఎత్తుకుంటరు- గంతేగని మేము మిషినిరగ్గొట్టేటోల్లం గాదుసార్- కష్టంజేసి కూలడుగుతానం అయ్య అవ్వ అనుడెందుకు, అడుక్కతింటానమ?"

"నాదేంబోయింది, పోండ్లి పోండ్లి- కన్సిలేసన్ మీటింగు ఫేలయిందని రాశిపారేత్త- యిగ కోర్టులెంబడి దిరుగుండ్లి"

"పెదపెద్దోల్లట- పెద్దపెద్దోల్లు ఎట్లయిండ్రో" ఒకరు.

"అవన్ని యిక్కడ మాట్లాడకుండి- మంచిది యిగ మీరుయెల్లిపోండి, యెల్లండి" లేబరాపీసరు.

* * *

మాడిపోయిన గడ్కకుండను అంపలికాడవంగి కళకెల్లోవి గీకుతాంది బుచ్చవ్వ. పెద్దపోరి సారవ్వ గుడ్డకు పిడ్కలేరబొయింది. రెండోదు రాజిగాడు ఒర్రెల ఎర్గ

టోతాంరు- చిన్నోడు సీనిగాడు అవ్వ సింగులుబట్టుకొని ఓచేత యిరిగిపోయిన గంపె బట్కోని దాన్నిదీన్ని కొడ్తాండు- "యెహె ససరాదుర, అయింతకంపుదు నాశన మైతది" అనుకుంట పొలగాన్ని దూరంగొట్టింది- సద్దులయాల్లయితందని ఓసారి మిల్లు గేటుమొకాన దడిగట్టిన తంగేడుపొర్కలమీదికెల్లి లేపసూసింది. గేటులకెల్లి పట్టాల మీన టిప్పర్లైలు కాలిపెయిసబొగ్గు తీస్కత్తంది. అబొగ్గు ఈడ ఒక్కెత్తిపొంట పోస్తరు- గదె గుట్టలు గుట్టలు అయింది. ఆడోల్లకు మొగోల్లకు గవ్వేపాయికాన్ను అక్కడ- మల్ల సిరుంవంచిగీకుతాంది. గింతల మిల్లులకెల్లి "గుయ్యో"మని ఒకటే మోత- యాల్లగాదియాల్ల గిప్పుడు గిపె.దని అంటుప పనిడిసిపెట్టి ఇవుతలకచ్చి సూత్తాండ్రు. యింకేమున్నది "పుటుకుంది పుటుకుంది, .ల్లుకాలిపోతంది. యెగిరి పోద్దట, ఊరికూరె లేశిపోద్దట- పురుకుంది పుటుకుంది" అని ఒర్రుకుంట ఒగాయినె ఆ గుడిసెల్లకెల్లి ఉర్కుతాండు. ఓల్లుమొకాన సూపెటోల్లకేమున్నది గేట్లన్ని దాల్లా దీసున్నయి- అన్నికొతలల్లకెల్లి మంది ఒక్కపారే గుబెల్లున పైటికచ్చిండ్లు- అంత అల్లిబిల్లి అల్లిబిల్లిగ వుర్కుతాండ్లు- అక్కడ ఆసిడ్‌టాంకి లీకయిందట- బుస్సుమని పొగలెల్లుతానయ్- ఆపొగ యెవలుగింతబీల్చినా యిగవాల్లు ఖక్కన్నే అయిపోతరట- గ పొగలు యెక్కువయి యెక్కువయి చిన్నగ చిన్నగ మంటలుబుట్టినయ్- అది టాంకికి అంటేటని మొదలయింది. యిగ ఆయింత టాంకిదాకచ్చిందంటె అమిరికోని బాంబుకంటె యెక్కువనే యేగుద్దట యింకేమున్నది ఊరుకూడు బూడిదకుప్పైతె లేశిపోద్దట- మిల్లుల దేంజరుసైరను బెట్టిన్లు. అందరు పనులిడిసిపెట్టి యెక్కడోల్లక్కడ పరారుగమ్మతి, మిల్లుమొత్తం గాలికిడిసిపెట్టి మేనేజుమెంటోల్లు ఆపీసట్ల పెద్ద పెద్ద ఇంజనీర్లు సూపరువైజర్లు అందరు వాల్లకున్నకార్లు, జీపులు, మోటరుసైకిల్లు యేసుకొని తుపాకిగుండుకు అందకుంట గేట్లకెల్లి గుంయ్ గుంయ్‌మ .. పుమైండ్లు. కార్మికులు అందరు ఆగమాగమైతాండ్రు- గుడిసెల్లజనం దొరికినకాడికి పెండో తడుమంతో అందుకోని చిన్నచిన్న పోరగాండ్ల సంకలేసుకొని, జర పెద్దపోరగాండ్ల చెయిబట్టోని గొరగొర గుంజుకుంట ఒకటే ఉరుకుడుబెట్టిన్రు.

అందరు గుట్టమొకాన ఉరుకుతాండ్లు- గుట్టకు పెద్దలేరపయిన సారవ్వ మిల్లు కూతయిని యిటుజూత్తె యేమున్నదీ యిగ ఓ తుపాను గాలికి ఆకులు గొట్టుకపోయినట్టుగ ఊరుకూరె మనుషులంత కొట్కత్తినట్టు కనపడ్తంది- ఉర్కెటోల్లుర్కంగ కాతగానోల్లు ఒక్కెపొక్కల్ల దాక్కున్నరు. ఒరిగొదిగి పన్నరు- ఆడ మిల్లుల ఆసిడ్ టాంకికి దగ్గెరి కత్తంది- దాన్ని జూత్తాంటె యెవలకు పురికెటానికి కాల్లుగూడ లేత్తలెవ్వు- యేందో పిరికిజొచ్చింది. యిగ నిమిషాల మీదున్నయి పానాలు- అగో డాం అంటది అయిపాయె